ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 9
సంచిక : 116
పేజీలు : 3
ఆదివారం
16.11.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# కుల మతాలకు అతీతంగా

## నాగుల్ మీరా దర్గా ఉర్సు ఉత్సవాలు

- ఘనంగా శ్రీరాముని పట్టాభిషేకం

**టి మీడియా, నవంబర్15, ఇల్లెందు :** మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు. ఆహ్వాదకరమైన ప్రకృతి, ప్రశాంత వాతావరణంలో కొలువై నిజాం కాలం నుండి పేరు ప్రఖ్యాతి చెందిన పురాతన బొగ్గుటకు ఐదు కిలోమీటర్ల దూరంలో వెలిసిన నాగుల్ మీరా మౌలా చాన్ దర్గాహ్ షరీఫ్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. 1972లో కమిటీ ఏర్పడ్డ నాటి నుండి కార్తీక మాసం పౌర్ణమి నాడు ఇల్లందు దో నంబర్ బస్తీలో ఉన్న హజరత్ ఖాసిం దుల్హా దర్గాహ్ వద్ద ఉర్సు ఉత్సవాలు ప్రారంభమై 15 రోజుల పాటు వైభవంగా కొనసాగుతాయి. ఉర్సు ఉత్సవాల్లో చివరి రెండు రోజులు అతి ముఖ్యమైన ఘట్టంగా ప్రసిద్ధి చెందాయి. ఇల్లందు దో నంబర్ బస్తీ నుండి గంధకంతో ప్రారంభమయ్యే ర్యాలీ సత్యనారాయణపురం దర్గా వరకు కేరళ వాయిద్యాలు, నాగపూర్ ఖవ్వాలి గానాలతో, వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, గుర్రపు భగ్గీల మీద ఊరేగింపుగా తీసుకెళ్తారు. ఈ వేడుకలను తిలకించేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి భక్తులు భారీ ఎత్తున ఈ వేడుకలకు తరలివస్తారు. వారి మొక్కులను తీర్చుకుని నాగుల్ మీరా దీవెనలు పొంది సంతోషంగా తిరిగి వెళ్తారు.

### కుల మతాలకు అతీతంగా ఉత్సవాలు

చాలా సంవత్సరాల నుండి ఈ దర్గా ఉర్సు ఉత్సవాల్లో దర్గా మాలిక్ గా ఓ హిందూ ఉండడం మత సామరస్యానికి నిదర్శనం. దర్గా కమిటీ సభ్యులతో పాటు భక్తులు కూడా స్వచ్ఛందంగా వచ్చి దర్గా ఆవరణలో పనులు నిర్వహించి, ప్రశాంత వాతావరణంలో కాసేపు దర్గాలో గడిపిపోతారు. కుల మతాలకు అతితంగా అన్ని మతస్తులు వచ్చి దర్గాలో మొక్కులు చెల్లించుకుంటారు.

### దర్గాలో ఘనంగా శ్రీరాముని పట్టాభిషేకం

దర్గాలో ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి రోజున సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తారు. అనంతరం రాముని పట్టాభిషేక కార్యక్రమం రంగ రంగ వైభవంగా నిర్వహిస్తారు. ఇదే కాకుండా దర్గా కమిటీ ఆధ్వర్యంలో సత్యనారాయణపురం రామాలయంలో వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తారు. కుల మతాలకు అతీతంగా అందరూ ఒకటే అని చాటుతూ దర్గాను టూరిజం విద్యార్థులు సందర్శిస్తారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఈ ప్రాంతానికి తీసుకొచ్చి మత





సామరస్యంపై అవగాహన కల్పిస్తారు.

కార్తీక మాసం అమావాస్య రోజు దర్గా ఉర్సు ఉత్సవాలు

కార్తీక పౌర్ణమి రోజు ఇల్లందు దో నంబర్ బస్తీలో గల హాజరత్ ఖాసీం దుల్హా దర్గాహ్ వద్ద ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇది మొదలుకుని 14 రోజుల పాటు నాగుల్ మీరా దర్గా వద్ద ఉత్సవాలు కొనసాగుతాయి. ఈ సంవత్సరం ఈ నెల 19వ తేదీన సాయంత్రం 6 గంటలకు దో నంబర్ బస్తీ హజరత్ ఖాసీం దుల్హా దర్గాహ్ నుంచి ప్రారంభమయ్యే దర్గా ఉత్సవాలు 20వ తారీఖు సాయంత్రం 7 గంటలకు ఖవ్వాలి కార్యక్రమంతో ముగుస్తాయి.

### మనసు ప్రశాంతతకు

అనునిత్యం రకరకాల సమస్యలతో వ్యాపారంలో, నిత్య జీవితంలో ఇబ్బందులు కలుగుతున్న తరుణంలో ప్రతి శు క్రవారం దర్గాకు వెళ్లి ప్రశాంతమైన వాతావరణంలో ప్రత్యేక ప్రార్థనలు, ఒక గంట సేపు అక్కడే ఉంటే మనసు ప్రశాంతత పడుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగల రాజేందర్ అన్నారు. చాలా సంవత్సరాల నుండి తాను దర్గాకు వెళ్తూ ఉర్సు ఉత్సవాల్లో భాగస్వామి కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

దర్గాలో ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి రోజున సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తారు. అనంతరం రాముని పట్టాభిషేక కార్యక్రమం రంగ రంగ వైభవంగా నిర్వహిస్తారు. ఇదే కాకుండా దర్గా కమిటీ ఆధ్వర్యంలో సత్యనారాయణపురం రామాలయంలో వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తారు. కుల మతాలకు అతీతంగా అందరూ ఒకటే అని చాటుతూ దర్గాను టూరిజం విద్యార్థులు సందర్శిస్తారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఈ ప్రాంతానికి తీసుకొచ్చి మత సామరస్యంపై అవగాహన కల్పిస్తారు.

**కార్తీక మాసం అమావాస్య రోజు ఉత్సవాలు**

కార్తీక పౌర్ణమి రోజు ఇల్లందు దో నంబర్ బస్తీలో గల హాజరత్ ఖాసీం దుల్హా దర్గాహ్ వద్ద ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇది మొదలుకుని 14 రోజుల పాటు నాగుల్ మీరా దర్గా వద్ద ఉత్సవాలు కొనసాగుతాయి. ఈ సంవత్సరం ఈ నెల 19వ తేదీన సాయంత్రం 6 గంటలకు దో నంబర్ బస్తీ హజరత్ ఖాసీం దుల్హా దర్గాహ్ నుంచి ప్రారంభమయ్యే దర్గా ఉత్సవాలు 20వ తారీఖు సాయంత్రం 7 గంటలకు ఖవ్వాలి కార్యక్రమంతో ముగుస్తాయి.

**మనసు ప్రశాంతతకు**

అనునిత్యం రకరకాల సమస్యలతో వ్యాపారంలో, నిత్య జీవితంలో ఇబ్బందులు కలుగుతున్న తరుణంలో ప్రతి శుక్రవారం దర్గాకు వెళ్లి ప్రశాంతమైన వాతావరణంలో ప్రత్యేక ప్రార్థనలు, ఒక గంట సేపు అక్కడే ఉంటే మనసు ప్రశాంతత పడుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగల రాజేందర్ అన్నారు. చాలా సంవత్సరాల నుండి తాను దర్గాకు వెళ్తూ ఉర్సు ఉత్సవాల్లో భాగస్వామి కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## పరిసరాల పరిశుభ్రతతో

# ఆరోగ్యం

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



3లో...






## సీసీ కెమెరాలు ఏర్పాటు

# అభినందనీయం

**- ప్రశంసించిన ఎమ్మెల్యే.**



**టి మీడియా, నవంబర్15, ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తిలో భూక్య శోభన్ బాబు సోలార్ సీసీ కెమెరాలు స్వతహాగా ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ ప్రశంసించారు. స్థానిక రైతు వేదికలో సంబంధిత నిఘానేత్రాలను ఎమ్మెల్యే స్థానిక ఎస్సై గంగారపు కరుణాకర్, ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి లతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కొత్తగా ఏర్పాటయిన ఇనుగుర్తి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లతో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రూ. 7 కోట్ల రూపాయలతో ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య రూపుమాపేందుకు ఏటీసీని సాంక్షన్ చేయించామన్నారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అన్ని విధాలుగా డెవలప్ చేస్తామని స్పష్టం చేశారు.

### నిఘా నేత్రాలు కీలకం: ఎస్సై

లా అండ్ ఆర్డర్ పరిరక్షణలో నిఘా నేత్రాల పాత్ర కీలకమని ఎస్సై గంగారపు కరుణాకర్ అన్నారు. ఇనుగుర్తి లో శోభన్ బాబు అత్యాధునిక 20 సిసి కెమెరాలు వితరణ చేయడం శాంతియుత ప్రజా రక్షణకు ఉపయుక్తమని అభినందనిచారు. శోభన్ బాబు మాట్లాడుతూ..మండల అభివృద్ధికి తన వంతు సహాయంకొనసాగుతుందని ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ తో పాటు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజ్ హాస్టల్ ప్రారంభించిన -ఎమ్మెల్యే మురళీ నాయక్



**టీమీడియా, నవంబర్ 15,మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో నిర్మించిన బాయ్స్ హాస్టల్ను ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ గారు ప్రారంభించారు. కొత్త భవనం ప్రారంభంతో వసతి సమస్యలు తగ్గుతాయని మెడికోలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతుగత ప్రభుత్వ కాలంలో చేపట్టిన , పనులు పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. వసతి సదుపాయం లేక పలువురు మెడికోలు బయట ప్రైవేట్ గదులు తీసుకుని అధిక అద్దెలు చెల్లించాల్సి వచ్చిన పరిస్థితిని నుండి ప్రభుత్వం సొంత హాస్టల్ నిర్మించి సమస్యలు తీర్చిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాకు నియంత్రణకు చెక్ పోస్ట్

- **పౌర సరఫరాల శాఖ డిటి విజయ్ బాబు**



**టి మీడియా, నవంబర్15, ముదిగొండ:** ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా ధాన్యం రవాణా కాకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని పౌర సరఫరాల శాఖ డిటి విజయ్ బాబు తెలిపారు. శనివారం పౌర సరఫరాల శాఖ డిటి విజయ్ ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ డిటి విజయ్ మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తున్న నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా ధాన్యం రవాణా జరుగుతుందని, దీనిని అరికట్టేందుకు జిల్లా సరిహద్దు వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఏపీ నుంచి అక్రమంగా ధాన్యం రవాణా చేయడానికి వీలు లేదని, 24 గంటల పాటు అధికారులు చెక్ పోస్ట్ వద్ద కాపలా కాస్తున్నారని, అక్రమంగా ధాన్యం రవాణా చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు వాహనం, ధాన్యం సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు

- **జినుగు మరియన్న**
- **జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి**

**టి మీడియా,నవంబర్ 15, మహబూబాబాద్:** నూతన రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కల్పిస్తున్నాము వరిలో ఆయిల్ పామ్ సాగు చేయాలి



జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న విస్తీర్ణం బోర్లు, బావులు కింద ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు,7 మునగ వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు - ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం ఆయిల్ పామ్ ప్రగతిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన శ్రీమతి ఎస్. కె. యాస్మిన్ బాషా, సంచాలకులు ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ, తెలంగాణ తెలంగాణ పలు జిల్లాలలో రైతులు వరి పొలంలో ఆయిల్ పామ్ సాగు చేస్తూ తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం పొందుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలో వరి పంటలో ఆయిల్ పామ్ సాగును 3183 ఎకరాలలో సాగు చేస్తూ రైతులు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారు. వరి నాటే ముందు ఆయిల్ పామ్ మొక్కలను నాటుకొని, మొదటి 3 - 46 సంవత్సరాలు తోటను మెయింటెన్ చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో అనువైన నేలలు, వాతావరణం తదితర పరిస్తితులు అన్ని రకాల ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, కూరగాయలు, పూలు, మల్బరీ తదితర వాటిని సాగు చేయుటకు అనుకూలంగా ఉన్నవి. మహబూబాబాద్ జిల్లాలో ఉద్యాన పరిశోధన స్థానం, ఉద్యాన కళాశాల, కృషి విజ్ఞాన కేంద్రం కలవు. ఇక్కడ ఉన్న శాస్త్రవేత్తల ద్వారా విస్తరణ సిబ్బందికి మరియు రైతులకు పంటల సాగు పై పలు సాంకేతిక సలహాలు నిత్యం అందుబాటులో ఉన్నవి. ఓఇందుమూలంగా రైతులందరికి తెలియజేయునది ఏమనగా ప్రత్యామ్నాయ పంటలు మార్కెట్ డిమాండ్ ను పంటలు సాగు చేసి అధిక దిగుబడులు ఆదాయం పొందాలని తెలియజేయ నైనది.

## ఆడపిల్లలకు కరాటే ఆత్మ రక్షణ

- **డీఎస్పీ రవీందర్ రెడ్డి**



**టీ మీడియా, నవంబర్ 15,మణుగూరు:** ఆడపిల్లలకు కరాటే ఆత్మ రక్షణ అని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం నల్గొండలోని దేవరకొండలో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 లో అత్యంత ప్రతిభ కనబరిచిన మణుగూరు విద్యార్థులను, లేడీ సీనియర్ కరాటే మాస్టర్ (బ్లాక్ బెల్ట్ థర్డ్ డాన్) కాశీ మల్ల పద్మను అభినందించారు. ప్రతి ఒక్క ఆడపిల్ల తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలని ఇందుకు వారి తల్లిదండ్రులు పూర్తి సహాయ సహకారాలు అందజేయా లన్నారు. బ్లాక్ బెల్ట్ కటా బాలికల విభాగంలో గుగులోత్ రిషిక బంగారు పతకం, బ్రౌన్ బెల్ట్ బాలుర విభాగంలో నామ విగ్నేష్ బంగారు పథకం, బ్లూ బెల్ట్ బాలికల విభాగంలో గుగులోత్ ద్రువిక బంగారు పతకం, వైట్ బెల్ట్ బాలికల విభాగంలో గంగాపురి సాత్విక ద్వితీయ పథకం, గ్రేస్ మిషన్ స్కూల్ విద్యార్థులు విశాల్ వర్మ, ఆదిత్య దొర, గౌతం, ఇస్సాక్, శ్రీ నిశాంత్, నాగ విగ్నేష్ లు బంగారు, బ్రాంచ్ మెడల్స్ సాధించడం జరిగిందని కరాటే మాస్టర్ పద్మ తెలిపారు.

## వాహనదారులు పత్రాలు కలిగి ఉండాలి

- **-అదనపు ఎస్ఐ నాగభిక్షం**



**టీ మీడియా, నవంబర్ 15,బూర్గంపాడు:** రోడ్డు ప్రయాణం చేసే వాహనదారులు సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని బూర్గంపాడు అదనపు ఎస్ఐ నాగభిక్షం అన్నారు. మండలంలోని సారపాక ప్రధాన రహదారిపై శనివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్‌ను ధరించి రోడ్డుపై ప్రయాణం చేయాలన్నారు. వాహనాలను నిర్ణీత వేగంలో నడపాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని అన్నారు. నిబంధనలను పాటించకపోతే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ వెంట ట్రైనీ ఎస్ఐ దేవ్ సింగ్, కానిస్టేబుల్ మంగిలాల్ ఉన్నారు

## రైతుకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

### మాధారంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**టీ మీడియా, నవంబర్ 15, సింగరేణి (కారేపల్లి):** రైతుకు అన్ని విధాల సహకరిస్తూ రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం కారేపల్లి మండలం మాధారంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ పాలకవర్గం ప్రారంభించింది. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ద్వారా రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. మొక్కజొన్న పంట అధికంగా పండిస్తున్న మాధారం ప్రాంతంలో కొనుగోలు కేంద్రం కావాలని సొసైటీ పాలకవర్గం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ దృష్టికి తెచ్చి ఎమ్మెల్యే సహకారంతో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సింగరేణి మండలంలో విశ్వనాధపల్లి, మాధారం, ఎర్రబోడు, సింగరేణి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సైతం ఐకేపీ, సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరి ధాన్యంకు రూ. 500 బోనస్ ఇస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, కొత్తూరి రామారావు, కార్యదర్శి బల్లు హనుమంతరావు, ఏఈవో చంద్రకళ, మాజీ ఎంపీటీసీ భాగం రూపా నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్, రైతు ప్రతినిధులు బానోత్ రాంమూర్తి , కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారి అప్పారావు, రైతు నాయకులు బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, రైతులు భాగం వెంకటప్పారావు, భాగం నాగేశ్వరరావు, కాసాని లక్ష్మీనారాయణ, పాపినేని నాగేశ్వరరావు, అంగోత్ మత్రు, రఘు, మంకిన్ని చిన్న సైదయ్య, పిల్లలమర్రి వీరన్న, జాటోత్ వీరన్న, కుర్ర శ్రీను, గుర్రం నర్సింహరావు, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా చెక్ అందజేత



**టీ మీడియా, నవంబర్ 15, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం పోలంపల్లి నాగయ్యగుంపుకు చెందిన పొడుగు శేషగిరి కుటుంబానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన రూ. 2 లక్షల చెక్‌ను తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ తోటకూరి రాము శనివారం అందజేశారు. మృతుడు పొడుగు శేషగిరి టీజీబీలో రూ. 436 తో పీఎంజేజేబీవై పాలసీ తీసుకోవటంతో అతని కుటుంబానికి భీమా సొమ్ము రూ. 2లక్షలు చెల్లించారు. ఈసందర్భంగా మేనేజర్ రాము మాట్లాడుతూ బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు తప్పని సరిగా ప్రమాద భీమా, సాధారణ భీమా చేయించుకోవాలని సూచించారు. పంట రుణాలు తీసుకున్న రైతులు తప్పని సరిగా పంట రుణాలు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. రెన్యూవల్ చేసుకోవటం ద్వారా ప్రభుత్వం నుండి 3శాతం వడ్డీ రాయితీ లభిస్తుందన్నారు.

## యువతి ఆత్మహత్య బాధ్యుడిని శిక్షించాలి - పీవోడబ్ల్యూ



**టీ మీడియా, నవంబర్ 15, సింగరేణి (కారేపల్లి) :** ప్రేమ పేరుతో యువతిని మోసగించి ఆత్మహత్యకు కారకుడ్కైన నామ నరేష్‌ను శిక్షించాలని పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై. జానకి డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ రేలకాయలపల్లికి చెందిన జర్పుల సందీప్తిని ప్రేమపేరుతో వంచించటమే కాక సోషల్ మీడియాలో పోటోలు పెట్టి బ్లాక్ మెయిల్‌కు పాల్పడటంతో పరువు పోయిందని తీవ్ర ఆవేదనతో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. యువతి ఆత్మహత్యకు కారకుడ్కైన నామ నరేష్‌ను ఆరెస్టు చేయాలని, మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## మాజీ సర్పంచ్ బోడ కు నివాళ్లు ఆర్పించిన నేతలు



**టీ మీడియా, నవంబర్ 15, సింగరేణి (కారేపల్లి):** సింగరేణి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బోడా మోహన్ కృష్ణ సంస్మర కార్యక్రమం శనివారం కారేపల్లిలో జరిగింది. ఈకార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరారు, మాచర్ల గోపాల్ లు హాజరైనారు. బోడ మోహన్ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. సింగరేణి గ్రామపంచాయతీకి ఉపసర్పంచ్, సర్పంచ్ గా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, ముండ్ల ఏకాంబరం, కరకపల్లి రాయమల్లు. కాంగ్రెస్ నాయకులు బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు వాంకుడోత్ జగన్, డొంకెన రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ శిబిరాన్ని సందర్శించిన

- **గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్**



**టీ మీడియా,నవంబర్ 15, మహబూబాబాద్:** గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఈదుల పూసపల్లి ట్రైనింగ్ సెంటర్ ను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశీరాం నాయక్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న శిక్షణపై వివరాలను ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్ లకు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలో మొత్తం నాలుగు సెంటర్లలోఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్అంశం పైన ఐదు రోజులు శిక్షణ అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అందరూ సమయపాలన పాటించిశిక్షణలు వినియోగించు కోవాల్సిందిగా ఆదేశించారు.

## మధుమేహ పై అవగాహన సదస్సు.



**టీ మీడియా ,నవంబర్ 15, కొణిజర్ల:** ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కొణిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం శారద ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లతో లైవ్ కార్యక్రమంలో దీర్ఘకాలిక షుగర్ వ్యాధి వలన కంటిలోని నరములు, గుండెకు సంబంధించిన సమస్యలు, మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు, పాదాలలో రక్తనాళాలకు సంబంధించిన సమస్యలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి రెగ్యులర్గా పరీక్షలు చేయించుకుంటూ షుగర్ ని అదుపులో ఉంచుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వి.భాస్కరరావు, రోజా రాణి, ల్యాబ్ టెక్నీషియన్ వీరయ్య, స్టాఫ్ నర్స్ స్వర్ణ, ఏఎన్ఎం రిజ్వాన,ఆశా కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## ఆహార నియమాలు పాటిస్తే మధుమేహాన్ని నియంత్రించొచ్చు

- **డాక్టర్ చందన**



**టీ మీడియా,నవంబర్ 15, కామేపల్లి :** శారీరిక శ్రమ దృష్టి సారించి ఆహార నియమాలు పాటిస్తే మధుమేహ వ్యాధిని నియంత్రించొచ్చని మండల వైద్యాధికారిణి డాక్టర్ నెల్లూరు చందన పిలుపునిచ్చారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా శనివారం కామేపల్లి లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యశాలలో వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చందన మాట్లాడుతూ మధుమేహం చాలా సార్లు నిశ్శబ్దంగా ప్రారంభమవుతుందని అందుకే ప్రతి ఒక్కరు బ్లడ్ షుగర్ చెక్ చేయించుకోవాలని సూచించారు. మధుమేహ వ్యాధి వచ్చిన వారు భయపడాల్సిన పనిలేదని దానిని నియంత్రణలో ఉంచుకోవచ్చని అన్నారు.ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శరీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడి వల్ల ఈ వ్యాధి రావడానికి ఆస్కారం ఉంటుందని వెల్లడించారు. అనంతరం వైద్యశాలలో ఏర్పాటుచేసిన క్యాంపులో 145 మందికి డయాబెటిక్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ వో కె వెంకటేశ్వర్లు, హెచ్ ఎస్ లు రాధాకృష్ణ ,నరేంద్ర నాయక్, స్టాఫ్ నర్స్ పుష్పలత, హెల్త్ అసిస్టెంట్లు తిరుమలయ్య, ఎస్ శ్రీనివాస్, రాంబాబు, మల్లికార్జున్ ,ఎ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ



**టి మీడియా,నవంబర్ 15, తొర్రూరు :** శనివారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మండలంలోని తొర్రూరు ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని ధాన్యాన్ని, రిజిస్టర్ లను పరిశీలించి రైతులతో మాట్లాడారు, ప్రభుత్వం సూచించిన విధంగా కేంద్రాలు నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, రైతుల సౌకర్యార్థం త్రాగునీరు టెంట్స్ చైర్స్ సదుపాయాలు కల్పించాలని సూచించారు,రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకొని పకడ్బందీగా ఉండాలన్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్స్ వేయింగ్ మిషన్స్ మ్యాచ్చర్స్ మిషన్లు గన్ని సంచులు లను సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రస్తుత వాతావరణ పరిస్థితులను రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ జాగ్రత్తపరిచాలన్నారు, సన్న వడ్లు, దొడ్డు వడ్లు, కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇప్పటికే ప్రత్యేక అధికారులు అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు నిర్వహించి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అదనపు కలెక్టర్ వెంట సెంటర్ నిర్వాహకులు మురళి, కే రమేష్, తదితరులు ఉన్నారు.

# సీనియర్ సిటిజన్ ట్రిబనల్ ప్రారంభం

**-సీనియర్ సివిల్ జడ్జిశాలిని**







**టి మీడియా,నవంబర్ 15, మహబూబాబాద్ :**మహబూబాబాద్ పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి లీగల్ సెల్, శాలిని ఎస్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, లు కలసి సీనియర్ సిటిజన్ యొక్క ట్రిబనల్ లోకల్ లీగల్ సెల్ ప్రత్యేక విభాగంను ఆర్డీవో కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జ్ కార్యదర్శి న్యాయ సేవా సంస్థ మాట్లాడుతూ జిల్లాలోని సీనియర్ సిటిజన్స్ లకు ఏర్పడే సమస్యల పరిష్కారం కోసం ఒక మంచి వేదిక ప్రభుత్వం కల్పించిందని దీని ద్వారా వారి యొక్క గ్రీవెన్స్ లను సమర్పించవచ్చని వెంటనే స్పందించి ఈ సెల్ ద్వారా ప రి ష్ క రి ం చ్ డ ం జరుగుతుందని కావున జిల్లాలో అవసరమున్న ప్రతి ఒక సీనియర్ సిటిజన్ వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సిటిజన్స్ యొక్క సమస్యలు తెలుసుకొని వారి సలహాలు సూచనలు తీసుకున్నారు.

# సొంతింటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ

**-మండల కాంగ్రెస్ నాయకులు గాండ్ల సురేష్**



**టి మీడియా, నవంబర్15, మణుగూరు :** రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని మండల కాంగ్రెస్ నాయకులు గాండ్ల సురేష్ అన్నారు. శనివారం సమితి సింగారం గ్రామపంచాయతీలోని అశోక్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, లబ్ధి దారులు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి విడతలవారీగా వచ్చే లబ్ధి పొందాలన్నారు. డ్వాక్రా గ్రూపులో ఉన్నటువంటి మహిళలకు రూ. లక్ష వరకు లోన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు.ఒక్క పేదవాడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పనిచేస్తున్నారని, స్పష్టం చేశారు. మీ కోసం, మీ సంక్షేమం కోసమే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, పారదర్శకంగా ఎవ్వరి మధ్యవర్తిత్వం లేకుండా అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, పద్మాల సత్యనారాయణ, దాసరి కృష్ణ, కొలపిన్ని మానస, గద్దల ఆదిలక్ష్మి, దాసరి పార్వతి పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

- **లకారం ట్యాంక్ బండ్ లో చేప పిల్లల విడుదల**



**టీ మీడియా, నవంబర్ 15, ఖమ్మం :**పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగుగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శనివారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని లకారం ట్యాంక్ బండ్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఖమ్మం నగరంలో అంతర్గతంగా పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉందని, పారిశుద్ధ్య నిర్వహణలో స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. గోల్లపాడు ఛానల్, లకారం చెరువు, డంపు యార్డ్, కలెక్టరేట్, బస్టాండ్ పరిస్థితులను అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేసుకుని బాగు చేయడం జరిగిందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సైతం అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్లాస్టిక్, చెత్త మురికి కాలువలో వేయడం ద్వారా దోమలు వ్యాప్తి చెంది, మన పిల్లలకే డెంగ్యూ వంటి రోగాలు వస్తున్నాయని, మన సంపాదన మొత్తం ఆస్పత్రుల పాలు అవుతున్నదని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. మన పిల్లలను బాగా చదివించుకోవాలని, ఇక్కడ మంచి రెసిడెన్షియల్ పాఠశాలలు, వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు అందుబాటు లో ఉన్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ధంసలాపురం కు మురుగునీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి లకారం ట్యాంక్ బండ్ లో మంత్రి చేతుల మీదుగా చేప పిల్లలు విడుదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మత్సకారులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలు విడుదల చేస్తుందని అన్నారు. లకారం లో 82500 చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 3.5 కోట్ల చేప పిల్లలను నీటి వనరుల్లో 224 మత్స్యకార సహకార సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేస్తున్నామని తెలిపారు. చెరువులో విడుదల చేసే చేప పిల్లలకు సరైన సమయంలో ఫీడ్ అందే విధంగా చూడాలని, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఖమ్మం నియోజక వర్గం పరిధిలో 17 లక్షల చేప పిల్లలను ఉచితంగా విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల విడుదల కార్యక్రమం ద్వారా మార్కెట్లో చేపల లభ్యత పెరుగుతుందని, ప్రజలకు మంచి ప్రోటీన్ ఫుడ్ అందుతుందని, దీనిని పూర్తిస్థాయిలో వినియోగించు కుంటూ మత్స్యకార సహకార సంఘాలు ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ప్రమాదాల్లో మృతిచెందిన మత్స్య కార్మికులు కొత్తగూడెం, ధాంసలాపురం కు చెందిన కనకయ్య, రఘునాధపాలెం కు చెందిన మంగయ్య కుటుంబాలకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్ క్రింద రూ. 5 లక్షల చొప్పున భీమా చెక్కులను మంత్రి అందజేశారు . ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ డా. పి. శ్రీజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, స్థానిక కార్పొరేటర్ కృష్ణ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రామ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా పానకం ధ్వంసం



**టి మీడియా, నవంబర్15, బూర్గంపాడు :** బూర్గంపాడు గ్రామ శివారులోని గోదావరి నది ఒడ్డున జిల్లా అబ్కారీ టాస్క్ ఫోర్స్ ఎస్సై గౌతమ్, తన బృందంతో కలిసి దాడులు నిర్వహించారు. కాగా నాటు సారా తయారీకి ఉపయోగించే 15 డ్రమ్ముల తవుడు-పంచదార పానకాన్ని (750 లీటర్లు) స్వాధీన పర్చుకుని సంఘటన స్థలం నందే పారబోసి, డ్రమ్ములు ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ ఎస్ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో డిటిఎఫ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, గురవయ్య, సుమంత్, రమేష్ పాల్గొన్నారు.